
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
జగిత్యాల
బుధవారం | 16-8-2017



బంగారు తెలంగాణకు

బాటలు వేద్దాం...



- జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా..
- జాతీయోద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం
- పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- ఎస్సారెస్పీ పునరుజ్జీవంతో జగిత్యాల సస్యశ్యామలం
- డిసెంబర్ నెలాఖరునాటికి ఇంటింటికీ గోదావరి జలాలు
- సాదా బైనామాల ద్వారా భూ యాజమానులకు శాశ్వత హక్కులు
- జిల్లాలో శాంతి భద్రతలు మెరుగుపడ్డాయి
- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్
- జగిత్యాల ఖిల్లా కోట గోడపై జాతీయ జెండా ఆవిష్కరణ

ఏ ఆశయం కోసం స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామో ఆ లక్ష్యం దిశగా అందరం కలిసి బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలు వేద్దామని ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల ఖిల్లాలో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ కోటగోడపై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. భారత జాతీయోద్యమ స్ఫూర్తితో, అహింసా మార్గంలో పోరాడి మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కృషి ఫలితంగా జగిత్యాల జిల్లా గడిచిన మూడేళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జిల్లాల పునర్వ వస్థీకరణలో నూతన జిల్లాగా ఏర్పాటు కావడంతో అనేక సంక్షేమ కార్యక్రమాల అమలులో మనం రాష్ట్రంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నామన్నారు.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల



ప్రసంగిస్తున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్



9



జిల్లాలో ఘనంగా

స్వాతంత్ర్య వేడుకలు

చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా స్వచ్ఛభారత్ మిషన్ అవార్డు అందుకుంటున్న జిల్లా కలెక్టర్ శరత్





- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- చీఫ్ విప్ చేతులమీదుగా జాతీయ, రాష్ట్ర పురస్కారాలు అందుకున్న కలెక్టర్
- 158 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

- లోపలి పేజీల్లో

షటిల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

- జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్న జిల్లా క్రీడాకారులు
- రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు కృషి
- జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి పి ఉపేందర్‌రావు



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొంటూ ప్రతిభ చాటుతున్నారని జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి పి.ఉపేందర్‌రావు అన్నారు. జిల్లాలో ఈ క్రీడకు మంచి గుర్తింపు ఉందని ఈ సంవత్సరం జిల్లాలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు కృషి చేస్తున్నామని,ఇటీవల జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు సాయి క్రీడా అకాడమికి ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని ఆంధ్రజ్యోతికి ఉపేందర్‌రావు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్ర: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

జ: జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. అసోసియేషన్ నేతృత్వంలో పలు రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించగా క్రీడాకారులు రాణిస్తున్నారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి వారిని మున్ముందు జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం. జిల్లా నుంచి ఇటీవల ఇద్దరు క్రీడాకారులు సాయి క్రీడా అకాడమికి ఎంపికయ్యారు.

ప్ర: బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు ఎలా ఉన్నాయి?

జ: జాతీయ క్రీడల్లో పాల్గొన్న బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంది. యువ క్రీడాకారులు వారి ప్రతిభతో అభివృద్ధిలోకి వస్తున్నారు. బ్యాడ్మింటన్ క్రీడాకారులకు బ్యాంకులు, రైల్వేస్, సర్వీసెస్, పోలీసు సంస్థలు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి.

ప్ర: క్రీడాభివృద్ధికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

జ: జిల్లా కేంద్రంలో రెండే రెండు ఇండోర్ కోర్టులున్నాయి. వాటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఉన్న అవకాశా లను సద్వినియోగం చేసుకునేలా క్రీడాకారులకు శిక్షణను ఇస్తున్నాం. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారికి క్రీడా దుస్తులతో పాటు ప్రయాణ భత్యాలను అందిస్తున్నాం. ప్రతి సంవత్సరం వేసవిలో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నాం.

ప్ర: మీ భవిష్యత్తు కార్యక్రమాలేమిటి?

జ: జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులు అనేక మంది ఉన్నారు. వారిలోని ప్రతిభను గుర్తించేందుకు గ్రామ స్థాయిలో శిక్షణ శిబిరాలతో పాటు పోటీలను నిర్వహించాం. జిల్లాలో ఒక ప్రత్యేక ఇండోర్ స్టేడియాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయి క్రీడలను జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణను అందించేందుకు కోచ్‌ను క్రీడా శాఖ తరపున నియమించేందుకు కృషి చేస్తున్నాం.

ప్ర: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

జ: నేను గత 30 సంవత్సరాలుగా షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా అనేక రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా షటిల్ బ్యాడ్మింటటెన్ అసోసియేషన్ కార్యదర్శిగా గత 30 సంవత్సరాలుగా ఉంటూ జిల్లాలో ఈ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నాను. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుక వచ్చాను.

ఛాంపియన్స్‌గా నిలుస్తాం..

ఖేల్

- గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న జిల్లా ఖో-ఖో క్రీడాకారిణిలు ● 17 నుంచి రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలు
- ముమ్మర సాధనలో జిల్లా బాలికల జట్టు ● ఈ నెల 7 నుంచి సాగుతున్న శిక్షణ శిబిరం



జిల్లా సీనియర్ బాలికల ఖోఖో జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్: లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని అనునిత్యం అన్వయించుకుంటూ ముందుకు పోతే ఏ రంగంలోనైనా విజయాలు వరిస్తాయి. ఈ నేపథ్యంలో సీనియర్ బాలికల ఖో-ఖో జిల్లా జట్టు ఆత్మవిశ్వాసాన్నే ఆలంబనగా చేసుకొని విజయం కోసం కఠోర సాధనలో పాల్గొంటోంది. జిల్లాలో మరే క్రీడకులేని ఆదరణ ఖో-ఖో క్రీడకు ఉండడంతో జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎల్ఎండీ కేంద్రీయ విద్యాలయ మైదానంలో సీనియర్ బాలికల ఖో-ఖో జిల్లా జట్టుకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రంగారెడ్డిలోని సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి సీనియర్ ఖో-ఖో పోటీలు జరుగునున్నాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన బాలికలతో కూడిన జట్టుకు ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పర్యాయాలు ఈ శిబిరాలను నిర్వహిస్తుండడంతో జిల్లా జట్టు పటిష్టంగా తయారవుతోంది. ఈ శిబిరాన్ని జిల్లా ఖో-ఖో సంఘ అడహక్ కమిటీ సభ్యుడు వై మహేందర్‌రావు పర్యవేక్షిస్తుండగా బాలికల జట్టుకు ఆర్ తిరుపతిరెడ్డి కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. శిబిరంలో పాల్గొంటున్న వివిధ ప్రాంతాల క్రీడాకారిణిలను ఆంధ్రజ్యోతి పలకరించగా వారి అభిప్రాయాలు వారి మాటల్లోనే...



ఖోఖో క్రీడలో శిక్షణ పొందుతున్న బాలికలు

సత్తా చాటుతాం :బి లిఖిత, వేంపేట



గతంలో నాలుగు సార్లు జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను చాటాం. రాష్ట్ర ఛాంపియన్స్‌గా నిలుస్తాం. శిక్షణ శిబిరం బాగుంది. అనేక మెళకువల్లో శిక్షణ తీసుకుంటున్నాం. ప్రతిరోజు మూడుసార్లు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో ఉత్సాహంగా పాల్గొంటున్నాం.

శిక్షణ ఉపయోగకరంగా ఉంది : జి నవ్య,



జిల్లా జట్టుకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంది. గతంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. క్రీడాకారులందరికీ ఆటలతోపాటు చదువు కూడా ముఖ్యమే. శిక్షణ బాగుంది. అన్ని మెళకువల్లో శిక్షణ పొందుతున్నాం. జాతీయ స్థాయిలో ప్రతిభచాటిన క్రీడాకారిణిలకు ప్రత్యేక పారితోషికాలను అందించాలి.

ఖో-ఖో అంటే నాకు ప్రాణం: ఎస్ అపర్ణ, నగునూరు



గ్రామీణ క్రీడ ఖో-ఖో అంటే నాకు ప్రాణం. గతంలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పలు ఖో-ఖో పోటీల్లో పాల్గొన్నాను. క్రీడల్లో ప్రతిభ చాటుతూ చదువులోను రాణిస్తున్నాను. గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఈ పోటీల్లో విజేతలుగా నిలుస్తాం. జిల్లా పేరును నిలబెడతాం.

క్రీడాకారిణులు ప్రతిభ చాటుతున్నారు..

- ఆర్ తిరుపతిరెడ్డి, బాలికల జట్టు కోచ్



రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీల్లో జిల్లా జట్టు సత్తా చాటుతుంది. శిక్షణ శిబిరంలో ముమ్మర సాధన చేశారు. తప్పక ఫలితం దక్కుతుంది. అఫెన్సింగ్, డిఫెన్సింగ్‌లలో జట్టు పటిష్టంగా ఉంది. ఖో-ఖోలో గ్రామీణ క్రీడాకారిణిలు మంచి ప్రతిభ చాటుతున్నారు. మన జట్టు ఛాంపియన్స్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

జిల్లా జట్టు సమతుల్యంగా ఉంది

- ఎం ఇందు, మెట్‌పల్లి



ఈ శిక్షణ శిబిరం బాగుంది. జిల్లా జట్టు ఛేజింగ్, రన్నింగ్ రెంటిలో సమతుల్యంగా ఉంది. జట్టులో జాతీయస్థాయి క్రీడాకారిణిలుండటం మనకు శుభ పరిణామం. ఈ రాష్ట్ర పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేస్తాం. గతంలో రెండు రాష్ట్ర, ఒక జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జిల్లాకు ప్రత్యేక ఖోఖో కోచ్‌ను నియమించాలి.

ఇల్లందకుంట ఆలయ సమాచారం



ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం
సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ప్రాథమిక స్థాయి నుంచే వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి

- జిల్లా పెటా సభ్యుడు డీ రమేశ్

కరీంనగర్ స్పోర్ట్స్: ప్రస్తుతం ఉన్నత పాఠశాల ల్లోనే వ్యాయామ విద్యను అందిస్తున్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పోస్టులను కూడా ఉన్నత పాఠశాలలకే మంజూరు చేస్తున్నారు. దీంతో చిన్నతనంలో వ్యాయామ విద్య, ఆటలకు విద్యార్థులు దూరమవుతున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు, చిన్న తనంలో విద్యార్థులను శరీరకంగా, మానసికంగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రాథమిక స్థాయి నుంచే వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పాఠశాల స్థాయిలో ఆటలకు అవసరమైన నిధులను ప్రభుత్వం అందించాలి. అప్పుడే విద్యార్థులు, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనగలుగుతారు. క్రీ డా మైదానాలు లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడాక్రీడా మైదానాలను ఏర్పాటు చేయాలి. పాఠశాలల్లోని ఇతర ఉపాధ్యాయులకు ఇస్తున్నట్లుగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు సంవత్సరానికి రెండు పర్యాయాలు ఓరియెంటేషన్ శిక్షణను అందించాలి.



ఉద్యోగి వాయిస్



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా
రాయికల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

ఇంటి బాట పట్టిన ఒమన్ బాధితులు

- నేడు హైదరాబాద్‌కు చేరుకోనున్న ఆరుగురు
- కంపెనీ తప్పిదాలపై ఒమన్‌లో లేబర్ కోర్టులో కేసు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఉపాధి నిమిత్తం ఒమన్‌కు వెళ్లిన బాధితులు అక్కడ కంపెనీ యాజమాన్యం మోసాలకు గురై ఇంటిదారి పడుతున్నారు. ఏడెనిమిది సంవత్సరాలుగా ఒకే కంపెనీలో పని చేసినవారికి రూ.లక్షల్లో గ్రాట్యుటీ ఇవ్వాల్సి ఉండగా, కంపెనీ యాజమాన్యం తప్పించుకునేందుకు కంపెనీలో పని లేదంటూ మూడు, నాలుగు మాసాలుగా వేతనాలు నిలిపివేసింది. దీంతో తెలుగువారు ఇబ్బందులు పడుతున్నారు. అయితే కంపెనీ యాజమాన్యం మొండికేయడంతో గత్యంతరం లేని కార్మికులు ఒమన్‌లోని లేబర్ కోర్టులో కేసు వేశారు. తుది తీర్పు వచ్చేవరకు చాలా కాలం పట్టే అవకాశం ఉండటంతో గత్యంతరం లేని కార్మికులు ఇండియన్ ఎంబసీకి పవర్ ఆఫ్ హటార్ణీ హక్కులు కల్పించి ఇంటిదారి పడుతున్నారు. ఒమన్‌లోని గల్ఫ్ పెట్రోన్ కంపెనీలో దాదాపు 900 మంది భారతీయులు పని చేస్తున్నారు. ఇందులో తెలంగాణకు చెందినవారు 200 మందికి పైగా ఉండగా, జగిత్యాల జిల్లాకు చెందినవారు 30 మంది వరకు ఉన్నారు. ఏడెనిమిది సంవత్సరాలుగా అక్కడే పని చేస్తుండగా, ఒక్కొక్కరికి గ్రాట్యుటీ కింద రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు రావాల్సి ఉంది. పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి ఉండటంతో కంపెనీ యాజమాన్యం మొండికేసి బలవంతంగా కార్మికులను వెల్లగొట్టేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మూడు, నాలుగు మాసాలుగా వేతనాలు నిలిపివేయడంతో కార్మికులు చేతిలో డబ్బులు లేక నానా యాతన పడుతున్నారు. ఆంధ్రజ్యోతిలో ఒమన్‌లో తెలుగువారి కష్టాలు శీర్షికన ప్రత్యేక కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై ఇప్పటికే కార్మికులు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్, తెలంగాణ ఎన్‌ఆర్‌ఐ మంత్రి కేటీఆర్, నిజామాబాద్ ఎంపీ కవితలకు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడంతో అందులో పని చేస్తున్న కార్మికులు కంపెనీ యాజమాన్యంపై అక్కడే లేబర్ కోర్టులో కేసు వేశారు. కేసు పరిష్కారం అయ్యేవరకు సమయం పట్టే అవకాశం ఉండటంతో పూర్తి స్థాయి హక్కులను ఇండియన్ ఎంబసీకి అప్పగిస్తూ పౌర పటానీ ఇచ్చారు. అక్కడే ఇండియన్ అంబాసిడర్ ఇంద్రామణి పాండేకు పూర్తి హక్కులు కల్పించారు. ఇండియన్ ఎంబసీ వీరికి ఉచితంగా ఫ్లైట్ టిక్కెట్ అందించేందుకు ముందుకు వచ్చింది. దీనికి తోడు ఒమన్‌లోని తెలంగాణ వింగ్ ఆఫ్ ఇండియన్ సోషల్ క్లబ్ కన్వీనర్ గణేష్ గుండేటి ఒక్కొక్కరికి ప్యాకెట్ మనీ కింద రూ.1000 అప్ప గించారు. దీంతో 50 మంది భారతీయులు ఇండి యాకు మంగళవారం బయలుదేరారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్ట్‌కు ఆరుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుజ్జు లక్ష్మణ మూర్తి, చింత తులసీ రావు, పురుషోత్తం, మోటూ రి గణేష్‌తో పాటు మరో ఇద్దరు, తెలంగాణకు చెందిన జడల బాబయ్య, వోడ్కారు భూమేష్ అనే ఇద్దరు వ్యక్తులు మొదటి ఫ్లైట్‌లో రానున్నారు. అయితే బాధితులు ఇంటికి చేరేలా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని బాధితుల పక్షాన ప్రవాసీ మిత్ర నిర్వాహకులు మంద భీంరెడ్డి, కడార్ల రంజిత్‌లు డిమాండ్ చేశారు.



ఒమన్‌లో ఇంటికి రావడానికి సిద్ధమవుతున్న బాధితులు

కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎట్‌హోం

- హాజరైన ఎస్పీ దంపతులు, ఇన్‌చార్జి జేసీ

జగిత్యాల టౌన్ / జగిత్యాల అర్బన్ : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం కలెక్టర్ శరత్ ఆధ్వర్యంలో ఎట్‌హోం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ అనంతశర్మ దంపతుల తోపాటు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ పారూఖీ, ఆర్డీఓ నరేందర్, డీఆర్‌డీఓ పీడీ అరుణశ్రీ, డిప్యూటీ కలెక్టర్ శ్యాప్రకాష్‌లతోపాటు జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతం చేయడంతో కృషి చేసినందుకు జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డులు, ప్రశంస పత్రాలను పొందిన ఉద్యోగులను కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. అనంతరం అధికారులకు తేనీటి విందును ఏర్పాటు చేశారు. కలెక్టర్ శరత్‌కు స్వచ్ఛభారత్ మిషన్ అవార్డుతోపాటు ఎక్స్‌లెన్స్ అవార్డు రావడంపై అధికారులు బోకెలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బల్దియా చైర్ పర్సన్ విజయ లక్ష్మి, జడ్పీ టీసీలు ప్రశాంతి, కృష్ణారావు, పాల్గొన్నారు.



ఎట్‌హోం కార్యక్రమానికి
హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

'ఆమరణ దీక్ష చేస్తా..'

బుగ్గారం: ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు కోసం త్వరలోనే ఆమరణ దీక్ష చేపట్టనున్నట్లు ఓసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఎన్నం కిషన్‌రెడ్డి తెలిపారు. అగ్ర వర్ణాల్లోని నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. ఓసీల స్థితిగతులను అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలోనే జగిత్యాలలో ఆమరణ దీక్ష చేపడతానన్నారు.

కార్యవర్గం ఎన్నిక

మల్యాల: మల్యాల చేయూత యువజన సంఘం అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షులుగా రవి, కార్యదర్శిగా ఈశ్వర్, కోశాధికారిగా శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సత్యం, తిరుపతిగౌడ్, విజయ్ తదితరులను ఎన్నుకున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



పూడూర్‌లో 60 మీటర్ల జెండాతో ఊరేగింపు

కొడిమ్యాల: మండలంలోని గ్రామాల్లో మంగళవారం ప్రజలు పంద్రాగస్టు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ స్వర్ణలతరాజ నర్సింగరావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్‌రావు, అటవీ రేంజ్ ఆఫీస్‌లో డీఎఫ్ ఆర్వో విద్యాసాగర్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కిరణ్‌కుమార్, కొడిమ్యాల, తిర్మాలాపూర్, పూడూర్ సింగిల్ విండో కార్యాలయాల్లో మల్లిఖార్జున్‌రెడ్డి, కృష్ణారావు, లక్ష్మారెడ్డి, కొడిమ్యాలలో సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ కార్యాలయంలో గంగాధర్, లక్మన్, పతాకావిష్కరణ చేశారు. ఐకెపీ కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో రమేష్, సూపరిండెంట్ వెంకటేశం, సీనియర్ సహాయకుడు వెంకటరమణ, ఏఈఈ జబ్బర్, ఉపాధ్యక్షుడు రాజేశం, ఎంపీటీసీలు చంద్రశేఖర్, శ్రీనివాస్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పతాకావిష్కరణ చేశారు. నాయకులు కొత్తూరి స్వామి, నర్సింహరెడ్డి, జనార్దన్, గణేష్, పాల్గొన్నారు పూడూర్‌లోని వివేకానంద ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 60 మీటర్ల జాతీయ పతాకాన్ని గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమాల్లో కరస్పాండెంట్ లక్మన్, సర్పంచ్ పద్మఅయిలయ్య, ప్రిన్సిపాల్ కార్తీక్‌చంద్ర, మురళి, భాస్కర్‌రెడ్డి, రామస్వామి, రాంరెడ్డి, లిగాగౌడ్, లక్ష్మీనారాయణ, రఘు పాల్గొన్నారు.

వెల్గటూర్‌లో..



జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఎచెందినవిద్యార్థులు ప్రభాత్ భేరి నిర్వహించారు. విజ్ఞాన్, శ్రీ చైతన్య పాఠశాలల చిన్నారుల వేశ ధారణలు ఆకట్టుకున్నాయి. ఎంపీ పీ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్‌రావు, పీఏ సీఎస్ చైర్మెన్ రామ్మోహన్ రావు, సర్పంచ్ గాజుల సతీ ష్, తహశీల్దార్ రాజేష్, ఎంఈవో చంద్రయ్య, ఏవో స త్యం, ఎస్సై వెంకటేశ్వర్ రావు, ఏఎంసీ చైర్మెన్ గంగారాం, డాక్టర్ వెంకటేష్, మోడల్ స్కూల్‌లో శ్రీనివాస్, ఏపీఎం చంద్రకళ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్, రాజారాం పల్లిలో బీజేపీ అధ్యక్షుడు తిరుమలా చారి, హెచ్‌ఎం భూమయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.



బుగ్గారంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్

బుగ్గారంలో..

మండల కేంద్రంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు నృత్యాలతో అలరించారు. పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ జెండా ఎగురవేశారు. వ్యవసాయ కార్యాలయంలో ఏవో జ్యోతిర్మయి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శరత్ చందర్, టీఆర్ఎస్ కార్యాలయం వద్ద జోగిన్‌పెల్లి సుచేందర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంఆర్‌పీఎస్ భవనం వద్ద జితేందర్, హెచ్‌ఎంలు లక్ష్మీనారాయణ, రవీందర్‌లు జెండా ఎగురవేశారు. అన్ని గ్రామాల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మల్యాలలో..

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలం



మల్యాలలో జెండాకు వందనం

లో ఘనంగా జరిగాయి. మండల పరిషత్ వద్ద ఎంపీపీ శ్రీలత, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీహరిరెడ్డి పంచాయతీరాజ్ కార్యాలయంలో డీఈఈ శంకరయ్య, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో రాఘవరెడ్డి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం చినరాజయ్య, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో విజయలక్ష్మి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో అనూష, రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద సబ్‌రిజిస్ట్రార్ మీరయ్య, మల్యాల సింగిల్ విండో చైర్మన్ సురేష్, పోతారంలో సాగర్‌రావు, నూకపల్లిలో అనీల్‌రెడ్డి, తక్కళ్ళపెల్లిలో అశ్విన్‌రెడ్డి, సోనియాగుడివద్ద నెళ్ళ రాజేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ కార్యాలయం వద్ద బొట్ల ప్రసాద్, మల్యాలలో బీజేపీ అధ్యక్షుడు సంకుర్తి సునీల్, మల్యాల పంచాయతీలో సర్పంచి నెళ్ళ అరుణలు జాతీయ జెండాలు ఎగురవేశారు. అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. మల్యాలలో విద్యార్థుల వివిధ వేషాధారణలు ఆకట్టుకున్నాయి. మార్కెట్ యార్డులో చైర్మన్ చింతపంటి లక్ష్మి జెండా ఎగురవేశారు. వైస్ చైర్మన్ మధుసుదన్‌రావు పాల్గొన్నారు.

ధర్మపురిలో..

మండలంలో 71 వ స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుక



జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ నవీన్‌కుమార్

లు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు జాతీయ జెండాను ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీపీలో ఎంపీపీ మమత, గ్రామ పంచాయతీలో సర్పంచ్ సత్యమ్మ, పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీపతి, ఏవో కార్యాలయంలో ఏడీ కృష్ణమోహన్, పశు వైద్యశాలలో సిబ్బంది, నంది విగ్రహ చౌరస్తా వద్ద జడ్పీటీసీ రాజమణి -రాజేందర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఇన్‌ఛార్జ్ సీఐ గజేందర్, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్, ఏఎంసీలో చైర్‌పర్సన్ దేవమ్మ, ఎంఆర్‌సీలో ఎంఈవో రాజమహేందర్‌రెడ్డి, ధర్మపురి, నేరెళ్ల విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈఈలు మహేందర్, రవి, కేడీసీసీబీలో మేనేజర్, ఓరియంటల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, దొంతాపూర్ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్స్, ధర్మపురి, జైనా, తిమ్మాపూర్‌పీఏసీఎస్‌ల్లో చైర్మన్‌లు బాదినేని రాజేందర్, సొల్ల నరేష్, నలుమాసు వైకుంఠం, సమాఖ్య కార్యాలయంలో పద్మ, కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, అన్ని గ్రామపంచాయితీల్లో సర్పంచులు జెండా ఎగుర వేశారు. విద్యార్థులకు జడ్పీటీసీ రాజమణి, ఎంపీపీ మమత బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఏడీఏ కృష్ణమోహన్‌రావు,వైస్ ఎంపీపీ రాజేష్ కుమార్, ఎంపీటీసీలు దినేష్, విజయలక్ష్మి, రమేష్, రాజ్యలక్ష్మి, రాధ, అంజయ్య, కో ఆప్షన్ మెంబర్ ఆసిఫ్ పాల్గొన్నారు.



గొల్లపల్లిలో బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

గొల్లపల్లిలో..

మండలంలో 71వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, కుల, యువజన, మహిళ సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ సత్తవ్వహన్మాండ్లు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుమచౌదరి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఉపేంద్ర చారి, ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో జమునాదేవి, సింగిల్‌విండో కార్యాలయంలో అధ్యక్షుడు ముస్కు నారాయణ రెడ్డి, మహిళా సమాఖ్యలో ఏపీఎం త్రివేణి, మార్కెట్ చైర్మన్ మాలోతు భాషు నాయక్, ఏవో కార్యాలయంలో ఏవో కరుణ, పశు వైద్య కార్యాలయంలో ప్రియాంక, పీహెచ్‌సీలో డా. ఇందు, సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌కో ఏఈ సత్యానారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాల,సిద్దార్థ కళాశాల, తెలంగాణ గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్స్, కేజీబీవీలో ప్రత్యేకాధికారి పావని, ప్రధానోపాధ్యాయులు, స ర్పంచ్‌లు జెండాలను ఆవిష్కరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు.

పెగడపల్లిలో..

మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. మండల పరిషత్‌లో ఎంపీపీ సత్తయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మారెడ్డి, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాజు, ఎంఆర్‌సీలో ఎంఈవో అంజారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకట్ రెడ్డి, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుధాకర్, టీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు మల్లారెడ్డి, ఐకేపీ లో ఏపీఎం సమత, ఏవో ఆఫీస్‌లో ఏవో కరుణ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ కమలేశ్వర్, మోడల్ పాఠశాల, కస్తూర్బా పాఠశాలల్లో ప్రిన్సిపాల్‌లు జెండావిష్కరణలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వసంత, వైస్ ఎంపీపీ కరుణాకర్ రావు, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పెగడపల్లిలో జెండా ఆవిష్కరణ

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

వెల్గటూర్: మండలంలోని స్థంభంపెల్లి గ్రామంలో మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి, శివ పంచాయతన, నవగ్రహ, ధ్వజ స్థంభ ప్రతిష్టాపనోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎంపీపీ శ్రీనివాస్ రావు, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మెన్ జువ్వాడి కృష్ణారావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ శ్రీనివాస్ రావు ఆలయ అభివృద్ధికి 15 వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజేష్, సర్పంచ్ పొడేటి లక్ష్మి, ఎంపీటీసీ రాంచందర్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, నాయకులు రవి, సత్తయ్య, రాజేంధర్, రమేష్, కొమురయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

పది టాపర్‌కు నగదు అందచేత

కొడిమ్యాల: కొండాపూర్ గ్రామానికి చెందిన గుండు రమణి అనే విద్యారి పదో తరగతిలో కొడిమ్యాల ఉన్నత పాఠశాల 2016-2017 టాపర్‌గా నిలువటంతో మండల ఆత్మీయుల వాట్సాప్ గ్రూప్‌లో ప్రోత్సాహకరంగా ప్రకటించిన 5116 రూపాయల నగదును తిర్మాలాపూర్ ఉపాధ్యాయుడు మల్లేశం మంగళవారం పాఠశాలలో అందించారు. సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, 1995-1996 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు కూడా నగదును అందించారు. కార్యక్రమంలో ప్రైవేటు వైద్యుల సంఘం నాయకుడు వెంకటేష్, సీసీ రాజు, వార్డు సభ్యుడు శ్రీనివాస్, మెడికల్ షాపుల సంఘం అధ్యక్షుడు రఘునందన్‌గుప్తా, ప్రవీణ్, సుదర్శన్, సాయి, ధనుంజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంత కష్టం



బురద గా మారిన రోడ్డు

వెలల్గటూర్: మండల కేంద్రంలోని ప్రధాన కూడలి అంబేడ్కర్ చౌక్ వద్ద బురదమయంగా మారడంతో స్వాతంత్ర్య దినోత్సవం సం దర్భంగా వివిధ పాఠశాలల చిన్నారులకు ఆటంకంగా మారింది. ప్ర భాత్ బేరిలో పాల్గొన్న చిన్నారులు ఇబ్బందులు పడ్డారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తుండడంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. ముందు చూపు లేని అధికారులు, నాయకుల పని తీరును గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. పోసిన మొరంను కనీసం నేర్పకపోవడంతో వచ్చి పోయే వారు ముక్కున వేలేసుకుంటున్నారు.

దాతలకు సన్మానం

కొడిమ్యాల: తిప్పయ్యపల్లి ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ల కొనుగోలుకు తిప్పయ్యపల్లి గ్రామానికి చెందిన కాటారం ఎస్సై చింతలతాడెం శ్రీనివాస్ 10వేల రూపాయల నగదును మంగళవారం అందించారు. ఆయనతో పాటు పూడూర్ సింగిల్ విండో డైరెక్టర్ మ్యాకల మల్లేశం పదివేల రూపాయలు అందించారు. దాతలను సర్పంచ్ నర్సయ్య, ఉపసర్పంచ్ మల్లారెడ్డి, గ్రామస్థులు సన్మానించారు.

చెట్లు సకల జీవరాశులకు ప్రాణాధారం

వెల్గటూర్: చెట్లు సకల జీవరాశులకు ప్రాణాధారమని ఎంపీపీ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో వంద మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజేష్, ఎంపీడీవో పురుషోత్తం రావు, ఎంఈవో చంద్రయ్య, ఈవోపీఆర్డీ రాజేశ్వరి, ఏఎంసీ చైర్మెన్ గంగారాం, పీఏసీఎస్ చైర్మెన్ రాంమోహన్ రావు, ఏపీఎం చంద్రకళ, సర్పంచ్‌లు సతీష్, సత్యం, కవిత, తిరుమల, చంద్రారెడ్డి, రాంరెడ్డి, ఎంపీటీసీలు వెంకటేష్, రవి, శంకరయ్య, మల్లేశం నాయకులు సలీం, సురేష్, సుగ్రీవరావు, శ్రీనివాస్, శేఖర్, మురలీధర్, శ్రీనివాస్, లచ్చయ్య, విష్ణు, రియాజ్, తిరుపతి పాల్గొన్నారు.

నృసింహుడికి ఆర్థిక శాఖ మంత్రి ఓఎస్డీ పూజలు

ధర్మపురి : ధర్మపురి నృసింహ స్వామి సన్నిధిలో మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ ఓఎస్డీ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వేద పండితుల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

గొల్లపల్లి : మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కనులపండువలా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ రావు 5,116 నగదు బహుమతిని విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

కొడిమ్యాలలో..

కొడిమ్యాలలో మంగళవారం ప్రజలు శ్రీకృష్ణాష్టమీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగడి బజార్‌లో ఉట్టీని కొట్టడానికి యువకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మెట్‌పల్లి	9985411297
మెట్‌పల్లి టౌన్	9908077733
ఇబ్రహీంపట్నం	9963596478
మల్లాపూర్	9949062917

ఆంధ్రజ్యోతి

మెట్‌పల్లి

4★

బుధవారం 16 ఆగస్టు 2017

మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

జగ్గసాగర్‌లో సరస్వతీ దేవీ విగ్రహావిష్కరణ



సరస్వతీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నఉపాధ్యాయులు

మెట్‌పల్లి: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో గల జడ్పీ హెచ్‌ఎస్‌లో మంగళవారం 1991-92 ఏడో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు సరస్వతీ దేవీ విగ్రహావిష్కరణ జరిపారు. పూర్వ విద్యార్థుల బ్యాచ్ సిల్వర్ జూబ్లిని పురస్కరించుకొని సరస్వతీ దేవీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పూర్వ ఉపాధ్యాయులు నంద గోపాల్, శంకర్, అజయ్‌ల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లెందుల కాంతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కమల, ఉప సర్పంచ్ ముదాం నర్సింలు, పూర్వ విద్యార్థులు పుల్ల శ్రీనివాస్, తుకారాం, తిరుపతి, రాజేందర్, నరేందర్, శ్రీదర్, మంజుల, లక్ష్మీ, శారద, అమృత తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు

మెట్‌పల్లి: క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎడ్మాల లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వేముల ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని చావిడి ప్రాంతంలో గల నూతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జగ్గసాగర్ ఉన్నత పాఠశాలల పది మంది విద్యార్థులకు దేవాదాయ, ధర్మాదాయ ఎడ్మల లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాలకు చెందిన 7, 8, 9వ తరగతి విద్యార్థులు సుమారు 30 మందికి ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్లు అరిసె లింగవ్వ, బీమనాతి సత్యనారాయణ, గుండెటి ప్రభాకర్, కట్ల మల్లేశ్, ఇరుకుల రంగయ్య, జూనియర్ అసిస్టెంట్ కూకట్ల రాజేందర్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మంగళగౌరీ వ్రతం



కోరుట్లలో సామూహిక వ్రతంలో పాల్గొన్న మహిళలు

కోరుట్ల: శ్రావణ మాసం పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని శివమార్కండేయ దేవాలయంలో మంగళవారం సామూహిక మంగళ గౌరీ వ్రతాలు కన్నుల పండువగా జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలో పలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. 108 ముత్తయిదువులతో సామూహిక మంగళ గౌరీ వ్రతాలను నిర్వహించి అమ్మవారికి పసుపు కుంకుమ భరణిలతో అర్చనలు చేశారు. అనంతరం వాటిని భక్తులకు వితరణ గా వించారు. అర్చకులు ప్రదీప్ శర్మ, నారంబట్ల శ్రీదర్ శర్మ, పద్మ శాలీ సంఘం అధ్యక్షుడు చిలుక గంగారాం, ప్రధాన కార్యదర్శి రుద్ర సుధాకర్, నాయకులు ప్రసాద్, జిందం లక్ష్మీనారాయణ, చెన్న విశ్వనాథం, యువజన అధ్యక్షుడు రుద్ర ఆనంద్ కార్య క్రమాలను నిర్వహించారు.



కోరుట్లలో పూజలందుకుంటున్న అమ్మవారు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

- హాజరైన ఎమ్మెల్యే కల్వకుంట్ల, సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ, డీఎస్పీ మల్లారెడ్డి
- అంబరాన్నంటిన జెండావందనం సంబురాలు

మెట్‌పల్లి: మెట్‌పల్లి డివిజన్‌లోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మెట్‌పల్లి పట్టణంలోని పలు వాడల్లో ఎటు చూసినా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఉదయాన్నే పట్టణంలోని ప్రధాన వీధుల్లో దేశభక్తి పాటలు పాడుతూ, వివిధ విన్యాసాలు చేస్తూ ప్రభాత భేరి కార్యక్రమాన్ని జరిపారు. స్థానిక బాలికల జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు మత్తు పదార్థాల నివారణకై ఇచ్చిన అవగాహన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, పాత బస్టాండు వద్ద ఖాధీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్‌లో, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో, కొత్త బస్టాండు వద్ద టీఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంల వద్ద ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జాతీయ జెండావిష్కరణ జరిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మలారెడ్డి, మున్సిపల్‌లో చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి - సహదేవ్, పట్టణంలోని కోర్టులో న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్, ఏఎంసీలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్క సురేశ్, కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ఎమ్మె ల్యే కొమిరెడ్డి రాములు, కొత్త బస్టాండు వివేకానంద విగ్రహం సమీపంలో ధర్మపురి దేవస్థాన అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణరావు, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ సురేందర్ తదితరులు జెండావిష్కరణ జరి పారు. అదే విధంగా ఎక్సయిజ్ స్టేషన్‌లో సీఐ చంద్ర శేఖర్, టీడీపీ కార్యాలయంలో నాయకులు సాంబారి ప్రభాకర్, బీజేపీ కార్యాలయంలో నాయకులు గంప శ్రీనివాస్, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ మారు మురళీధర్‌రెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ అమీనాబిలు జెండాలను ఆవిష్కరించారు. పలు ప్రాం తాల్లో మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్, ఆర్యవైశ్య సం ఘంలో అధ్యక్షుడు దొంతుల రాజుకుమార్, లయన్స్ క్లబ్‌లో అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్, శాస్త్రీ యువజన సంఘం వద్ద అధ్యక్షుడు కోట బుచ్చిగంగాధర్, వాసవిక్లబ్, వివిద కార్మిక సంఘాలు, యువజన, విద్యార్థి సం ఘాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నాయి. పలు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సాంస్కృతిక



జెండావిష్కరిస్తున్న చైర్‌పర్సన్ ఉమారాణి



జెండావందనం చేస్తున్న సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ

కార్యక్రమాలను నిర్వహించాయి. స్థానిక విజ్‌డమ్ హైస్కూల్‌లో నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమా ల్లో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకు లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, యువజన సంఘాల నాయకులు పాలొన్నారు. కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

మెట్‌పల్లి మండలంలో...

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన వెల్లుల్లతో పాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు మంగళవారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గురిజెల రాజు, వెల్లుల్లలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఆకుల లింగారెడ్డి, వెంకట్రావుపేటలో సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాక ఆవిష్కరణోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో...

మెట్‌పల్లి: పట్టణంలోని మెట్‌పల్లి హెడ్‌పోస్టాఫీస్ కార్యాలయ ఆవరణలో మంగళవారం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోస్టల్ ఏఎస్‌పీ వెంకటేశ్వర్లు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోస్టాఫీస్ అధికారులు, ఉద్యో గులు, పోస్టల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో మండలంలో....

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల మువ్వన్నెల జెండాలు ఎగరేశారు. పలు గ్రామాలకు చెందిన పాఠశాల విద్యార్థులు ఉదయమే ప్రధాన వీధుల ద్వారా జాతీయ నాయకుల వేషాధారణలో ర్యాలీ నిర్వహించారు. మల్లాపూర్ ఠాణాలో ఎస్ఐ సతీశ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విజయ-నర్సారెడ్డి, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ రాంరెడ్డి, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ తోట శ్రీనివాస్, ఎమ్మార్సీ కార్యాలయంతో పాటు పీహెచ్‌సీలో, ఎస్టీ గురుకులంలో, మోడల్ స్కూల్, బీసీ హాస్టల్ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.

ఇబ్రహీంపట్నం మండలంలో...



ఇబ్రహీంపట్నంలో జెండావిష్కరిస్తున్న సర్పంచ్ లత

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుజాత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాంనాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తేలు లక్ష్మి, ఎమ్మార్సీలో, విద్యుత్ కార్యాలయంలో ఏఈ దివాకర్‌రావు, పీహెచ్‌సీలో వైద్యులు, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్, ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ నేమూరి లతతో పాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. పలువురికి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మెట్‌పల్లి పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో...



మల్లాపూర్‌లో...

విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగించుకోవాలి

- మెట్‌పల్లి ట్రాన్స్‌కో ఏడీఈ గంగారాం

మెట్‌పల్లి టౌన్: వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారం నిర్వహిస్తున్న పరిష్కార వేదికను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి ట్రాన్స్‌కో ఏడీఈ గంగారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెట్‌పల్లి డివిజన్ పరిధిలో గల మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో గల మెట్‌పల్లి టౌన్-1, మెట్‌పల్లి టౌన్-2, మెట్‌పల్లి రూరల్, ఇబ్రహీంపట్నం, మేడిపల్లి(పశ్చిమ), మల్లాపూర్ ప్రాంతాలకు చెందిన విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ఈ నెల 17న పరిష్కార వేధికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తే పరిష్కార వేధికను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

కొనసాగిన సామూహిక పారాయణం

మెట్‌పల్లి: పట్టణంలోని చైతన్యనగర్‌లో గల చెన్నకేశవనాథ స్వామి ఆలయంలో సామూహిక పారాయణం మంగళవారం కొనసాగింది. 17న దేవాలయంలో పారయణం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

జగిత్యాల స్టాఫర్,9985411284,	జగిత్యాల టౌన్, 9618670108
జగిత్యాల అగ్రికల్చర్,9440231172	బీర్‌పూర్, 9394881518
జగిత్యాల రూరల్,9949111531	సారంగాపూర్, 9949323638
రాయికల్, 9440023248	మేడిపల్లి, 9849011819

గుడుంబా నిర్మూలన అందరి బాధ్యత


చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ

రాయికల్: గుడుంబా నిర్మూలన అందరి బాధ్యతని ఎంపీపీ పడాల పూర్ణిమ తిరుపతి అన్నారు. రాయికల్ మండల పరిషత్ కార్యాయలం ఆవరణలో గుడుంబా తయారీ మానేసిన ఇద్దరికి రూ.2లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గుడుంబా నియంత్రణకు కఠినచర్యలు తీసుకుంటోందన్నారు. అనంతరం రాయికల్‌కు చెందిన చందనగిరి ఆశమ్మ, పల్లికొండ లక్ష్మిలకు చెక్కులు అందజేశారు. జడ్పీటీసీ గోపిమాధవి రాజరెడ్డి, వైస్ ఎంపీపీ ఆడెపు లక్ష్మీనారాయణ, ఎంపీటీసీలు ఎద్దండి సింధూజ దివాకర్, కట్కం సులోచన రాజేశం, ముబీన్, రాజేంధర్, ఎంపీడీవో శివాజీ, తహసీల్దార్ చంద్రప్రకాశ్ ఉన్నారు.

టీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


టీఆర్‌ఎస్‌లో చేరినవారితో సంజయ్

జగిత్యాల టౌన్: టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు టీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని జగిత్యాల టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాలలో టీఆర్‌ఎస్ పార్టీలో సుమారు 50 మంది యువకులు, యాదవ సంఘం సభ్యులు చేరారు. పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, బీసీ సెల్ అధ్యక్షుడు లవంగ రాజేందర్, కత్తురోజు గిరి, ప్రభాత్ సింగ్, అబ్దుల్ ఖాదర్, ముజాహిద్, ఫిరోజ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ

జగిత్యాల రూరల్: జగిత్యాల మండలంలోని పెరుకపల్లె, గోవిందుపల్లె, హబ్సీపూర్, తాటిపెల్లి, ధర్మారం గ్రామాల్లో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో సామాజిక తనిఖీ నిర్వహించారు. వైస్ ఎంపీపీ గంగం మహేష్, ఎస్‌ఆర్‌పీ తిరుపతి, సర్పంచులు కమల, నీలం భూమన్న, మల్లేశం, అయిల్నేని రమాదేవిసురేందర్ రావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌కు విరాళాలు

రాయికల్: మండలంలోని ఇటిక్యాల మోడల్‌స్కూల్‌కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామస్థులు విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన కొడిమ్యాల నరేష్ రూ.60వేల విలువ గల ఎల్‌ఈడీ టీవీని అందజేశారు. ఇదే పాఠశాలలోని బాలికల హాస్టల్‌కు రూ.20వేల విలువ గల మినరల్ వాటర్‌ప్లాంట్‌ను కాటిపెల్లి నారాయణరెడ్డి విరాళంగా అందించారు. పదవతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5వేలను మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణగౌడ్ అందజేశారు. విద్యాకమిటీ అధ్యక్షులు మెక్కొండ రాంరెడ్డి, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగరెడ్డి, విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో నరేందర్


సారంగాపూర్‌లో ఎంపీపీ జెండా వందనం


జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మానస


రాయికల్‌లో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ

మురిసిన మువ్వన్నెల జెండా

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

జగిత్యాల టౌన్/ జగిత్యాల అర్బన్ : జగిత్యాల జిల్లా కేంద్రంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో కలెక్టర్ శరత్ జాతీయ జెండాను ఎగురవేశారు. కోర్టులో రెండవ అదనపు జిల్లా జడ్జి రంజన్ కుమార్, ఆర్డీవో నరేందర్, అర్బన్, రూరల్ తహసీల్దార్‌లు రాజమనోహర్‌రెడ్డి, మధుసూదన్, బల్దియా చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఎస్పీ అనంతశర్మ, డీఎస్పీ కరుణాకర్, టౌన్ సీఐ ప్రకాష్, ట్రాఫిక్ ఎస్సై ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ అశోక్ కుమార్, అంబేద్కర్ చౌక వద్ద ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావు, టవర్ సర్కిల్ వద్ద బాలె శంకర్,టీఆర్‌ఎస్ కార్యాలయంలో డాక్టర్ సంజయ్‌కుమార్, బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బాజోజీ భాస్కర్, ముదుగంటి రవీందర్‌రెడ్డి, వైఎస్‌ఆర్ సీపీ ఆధ్వర్యంలో కట్ట శివకుమార్, పాత బస్టాండ్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో చింత అనిల్, ఆర్టీసీ డిపోలో డీఎం హన్మంత రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ శీలం ప్రియాంకప్రవీణ్, వ్యవసాయ కార్యాలయంలో డీఏవో భాగ్యలక్ష్మి, ఉద్యాన శాఖ కార్యాలయంలో ప్రతాప్‌సింగ్, డీఆర్డీవో పీడీ అరుణశ్రీ, జైలర్ ప్రేమ్‌కుమార్, ఏడీఏ రాజేశ్వర్, డీటీవో కిషన్‌రావు, డీఎఫ్‌వో రమేష్, పశు సంవర్ధక శాఖ ఏడీ అశోక్‌రాజ్, డీఈవో వెంకటేశ్వర్లు, డీపీవో రాజన్న, ట్రాన్స్‌కో డీఈ కిష్టయ్య ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. సింగిల్ విండో కార్యాలయంలో అయిల్నేని గంగాధర్, ప్రెస్‌క్లబ్‌లో టీవీ సూర్యం, టీఎన్జీవోల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భోగ శశిధర్, పెన్షనర్ల సంఘం భవనంలో నలువాల హన్మండ్లు, హరిఅశోక్ కుమార్, టీబీసీ జేఏసీ జిల్లా శాఖ కార్యాలయంలో కొండ లక్ష్మణ్, మున్నూరు కాపు సంఘంలో జిల్లాల పెద్దన్న, ఉద్యోగ భారతీ కార్యాలయంలో రాంబాబు, రెవెన్యూ సంఘం కార్యాలయంలో వకీల్ జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పొలాస వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ లక్ష్మణ్, వ్యవసాయ కళాశాలలో ఏడీ డాక్టర్ పద్మజ జాతీయ జెండా ఎగురవేశారు. చల్‌గల్ మామిడి మార్కెట్‌లో కమిషన్ ఎజెంట్స్ అధ్యక్షుడు మోయిన్, ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు అమీన్, జగిత్యాల డివిజన్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో జెండా వందనం చేశారు. పట్టణంలోని ఆయా వార్డు కౌన్సిలర్‌లు, వివిధ స్వచ్ఛంధ సంస్థలు, ప్రైవేట్ కార్యాలయాలు, వ్యాపార సంస్థల ఎదుట జాతీయ జెండా ఎగురవేశారు.


టీఆర్‌నగర్‌లో స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి


జెండా వందనం చేస్తున్న సంజయ్‌కుమార్

సారంగాపూర్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కొల్ముల శారద, తహసీల్దార్ వసంత, సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యంరావు, డాక్టర్ జైపాల్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ కరీం, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేకాధికారి శిరీషా, పశువైద్యశాలలో డాక్టర్ శిరీషా, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పూసారం, రుద్రవీణ, గ్రామీణ బ్యాంక్‌లో మేనేజర్ నర్సయ్య, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో తిరుపతినాయక్, విద్యావనరుల కేంద్రంలో ఏంఈవో కాంతయ్య, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, కుల సంఘాల ఆధ్వర్యంలో సాయి తిరుపతి, టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గుర్రాల రాజేందర్ రెడ్డి, టీడీపీ ఆధ్వర్యంలో అనంతుల గంగాధర్‌రెడ్డి, వివిధ గ్రామపంచాయతీలలో సర్పంచులు ఆసాల జయ, భైరి మల్లేశం, బేతి సరిత, కంచర్ల శ్యామల, గుర్నాథం లక్ష్మి, భూక్య లావణ్య, తోడేటి శేఖర్ గౌడ్, కృష్ణారెడ్డి, గంగాధర్, గుర్రం స్వామి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో మొక్కలు నాటారు. ముప్పాల రాంచందర్‌రావు, వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్‌రెడ్డి, ఎంపీడీవో పుల్లయ్య, కొల్ముల రమణ పాల్గొన్నారు.

బీర్‌పూర్: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేందర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఆరోగ్యం, గ్రామాల్లో సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్ కార్యాలయల్లో జాతీయ జెండా ఎగురవేశారు.సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు, పాత రమేష్, సర్పంచులు కోనపెల్లి అనితగంగాధర్, చెరుపూరి నీరజ సుభాష్, ముక్క శంకర్, రంగు సులోచన మల్లేశం, జగునశ్రీను, రమేష్ పాల్గొన్నారు.

మేడిపల్లి: మండలంలో ఎంపీపీ పల్లి జమున, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో హరికిషన్, ఎపీఎం అశోక్, ఎంఈఓ గౌతమ్‌కృష్ణరావు, ఎఎస్సై జమీల్ అహెమద్, ఏవో త్రివేదిక, డాక్టర్ గంగప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్, సర్పంచ్ రాజాగౌడ్, ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ అవర్ణంలో హరితహరం మొక్కలు నాటారు.

రాయికల్: మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ చంద్రప్రకాశ్,ఎంపీపీ పడాలపూర్ణిమతిరుపతి, మండల వ్యవసాయాధికారి అనిల్, రేంజర్ నరేందర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ లింగంగౌడ్, సర్పంచ్ తురగరాజరెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ ఆయా కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. అనంతరం స్వచ్ఛభారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.

జగిత్యాల రూరల్: జగిత్యాల మండలంలో ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మానస, తహసీల్దార్ కార్యాలయంలో మధుసూదన్, జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కిరణ్ కుమార్, జగిత్యాల మండలంలోని టీఆర్‌నగర్‌లోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మండలంలోని తిప్పన్నపేట, రాజీవ్ చౌరస్తా వద్ద వైస్ ఎంపీపీ గంగం మహేష్, ఎంఈవో కార్యాలయంలో గాయత్రి, జగిత్యాల మండలంలోని లక్ష్మీపూర్, తిప్పన్నపేట గ్రామాల్లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.


బీజేపీ ఆధ్వర్యంలో..


జెండా వందనం చేస్తున్న రమణారావు


మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..


బీర్‌పూర్‌లో పుస్తకాలు అందజేస్తున్న ఎస్సై

విలేకరుల ఫోన్ నంబర్లు

కోరుట్ల	9440008586
కోరుట్ల రూరల్	9866572490
కథలాపూర్	9989472898

ఆంధ్రజ్యోతి
5★
కోరుట్ల
బుధవారం 16 ఆగస్టు 2017
కోరుట్ల, కోరుట్ల రూరల్, కథలాపూర్

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ అందజేత



బాడీ ఫ్రీజర్‌ను అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

కోరుట్ల: పట్టణంలోని లయన్స్‌క్లబ్ వాటర్ ప్లాంటు ఆవరణలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎలిమెల్ల ఉషా కిరణ్ బాడీ ఫ్రీజర్‌ను అందించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండావిష్కరణ అనంతరం లయన్స్‌క్లబ్ సేవల్లో భాగంగా ఇది వరకు ఉన్న బాడీ ఫ్రీజర్ కాకుండా మరో బాడీ ఫ్రీజర్‌ను పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు భూంరెడ్డి, స్వరాజ్, ప్రభాకర్, సత్యనారాయణ, డాక్టర్ దిలీప్‌రావు, ధనుంజయ్, చాప కిశోర్, అల్లాడి ప్రవీణ్, గుంటుక సురేశ్ బాబు, రఘునందన్, జీవన్‌రెడ్డి, వెంకటేశ్, గుణాకర్‌రెడ్డి, ప్రభాకర్, విజయ్, మహేశ్, వెంకటేశ్, రవీందర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ మెరిట్ విద్యార్థులకు పారితోషికం

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థులకు 2016-17 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో వివిధ కోర్సుల్లో మెరిట్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం విశ్రాంత ఉద్యోగి వొటారి చిన్న రాజన్న పారితోషికాలను అందించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వెగ్యారపు ప్రియాంక, పడాల రమ్య, బండి మానసలు ప్రతిభ కనబరచగా నగదు పారితోషికాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శక్కరి వెంకటేశ్, వైస్ ప్రిన్సిపాల్ శక్కరి అశోక్, అధ్యాపకులు భూమేశం, మేడి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఉద్యమం



పోస్టుకార్డులను ప్రదర్శిస్తున్న ఐవీఎఫ్ నాయకులు

కోరుట్ల: తెలంగాణ రాష్ట్రంలో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పోస్టుకార్డుల ఉద్యమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో కోరుట్ల పట్టణంలో మంగళవారం ఐవీఎఫ్ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు అల్లాడి మహేశ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డులను తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఈ సందర్భంగా మాతృ సంస్కృతి సేవా సమితిలో అనాధ పిల్లలకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షుడు నీలి మధు, మహాసభ పీఆర్‌ఓ బట్టు హరికృష్ణ, సభ్యులు కొక్కొండ రమేశ్, రం జీత్, మానుక ప్రశాంత్, కొత్త రాజు, హరిప్రసాద్, కోటేశ్, ప్రభాకర్, వెంకటేశ్, ప్రవీణ్, సునిత, సువర్ణ ఐవీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

మద్దుల చెరువు మత్తడి ఎత్తును పెంచాలి

కోరుట్ల: పట్టణంలోని మద్దుల చెరువు మత్తడి ఎత్తును మరింత పెంచాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ మత్తడి కింద ఉన్న పైపులను తొలగించాలన్నారు. మత్తడి ప్రాంతంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను ప్రభుత్వం నియంత్రించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, దాసరి మనోహర్, సామల్ల రాజేశం, వేముల రమేశ్, అందె రామయ్య, ఇలుటపు రాజం, ఎండీ అలీ, గంగాదర్, భూమయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంబారిపేట సబ్‌పోస్టాఫీస్‌లో ఎగరని జెండా..!

కథలాపూర్: మండలంలోని అంబారిపేట సబ్‌పోస్టాఫీస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులు, సిబ్బంది విస్మరించారు. కార్యాలయ గేటుకు తాళం వేసుకున్న సిబ్బంది జెండా ఆవిష్క రించకపోవడంతో స్థానికులు విస్మయం చెందారు. జాతీయ జెండాను పోస్టల్ శాఖ యంత్రాంగం నిర్లక్ష్యం చేయడం విడ్డూరమని ఎంపీటీసీ ప్రకాశ్, సర్పంచ్ సుధాకర్‌లు ఆరోపించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- పాల్గొన్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు
- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు



కోరుట్లలో మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల

కోరుట్ల: పట్టణంలో సోమవారం జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. టీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ శీలం వేణుగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోరుట్ల మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి వెంకటేశ్వర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా పట్టణంలోని గాండ్ల సంఘం, గౌడ సంఘం, మున్సిపల్ ఆరో వార్డు, లారీ అసోసియేషన్, మార్కెట్ కమిటీ, స్ఫూర్తి యూత్, మున్నూరుకాపు హన్మాండ్ల సంఘం, ప్రేరణ యూత్, అరెకటికె సంఘం, గట్ల తిలకేశ్వర సంఘం, పద్మశాల భవనం, ప్రెస్‌క్లబ్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పాల్గొని జెండా వందనం నిర్వహించారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కమిషనర్ వాణిరెడ్డిలు జెండావిష్కరణలు, వందనాలు నిర్వహించగా టీడీపీ ఆధ్వర్యంలో మానుక ప్రవీణ్, బీజేపీ ఆధ్వర్యంలో తిరుమల వాసు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, టీఆర్ఎస్ నాయకులు జువ్వాడి కృష్ణరావు పట్టణంలోని పలు చోట్ల, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో టీపీసీసీ ఓబీసీ సెల్ కన్వీనర్ విజయ్ ఆజాద్, బీజేవైఎం ఆధ్వర్యంలో వెంకటేశ్వర దేవాలయం వద్ద, పీస్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నంది చౌరస్తా వద్ద వివిధ కులమతాల పెద్దలు, సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక సీ ప్రభాకర్ గ్రంథాలయం, ఏబీవీపీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ భవనం ఎదుట ప్రజాప్రతినిధులు, నాయకులు జెండావిష్కరణలు చేయగా, ఎంవీఐ కార్యాలయం వద్ద ఎంవీఐ ఖాసీం, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సత్యనారాయణ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ఎస్ఆర్ఓ శ్రీనివాసాచారి, ఎస్టీఓ కార్యాలయం ఎస్టీఓ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం, మైనార్టీ గురుకుల విద్యాలయాల వద్ద ఆయా ప్రిన్సిపాల్‌లు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ కృష్ణకుమార్, జాతీయ రహదారి పక్కన పాత బస్టాండు వద్ద జాగృతి నాయకులు వెల్ముల శ్రీనివాస్, పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చిలుక గంగారాంలు జాతీయ జెండాలను ఎగురవేశారు. మాతృ సంస్కృతి అవాసం ఆధ్వర్యంలో కరస్పాండెంట్, ఆర్టీసీ ఆవరణలో డిపో మేనేజర్ వెంకటరమణ, చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు కటుకం గణేశ్, గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మానుక రాజేంద్ర ప్రసాద్, ఇం టర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్లాడి మహే శ్, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పబ్బ శివానందం, సీనియర్ సిటిజెన్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో బట్టు సుదర్శన్‌రావు, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు ముక్కెర శేఖర్ తదితరులు జెండావిష్కరణ చేసి వందనం సమర్పించారు. యువజన సంఘాల్లో జెండా ఆవిష్కరణ చేశారు. అదే విధంగా పట్టణంలోని పలు కుల సంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్‌లు పాల్గొన్నారు. వివిధ స్కూళ్లలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగగా పలు స్కూల్ విద్యార్థులు పట్టణంలో పలు వీధుల్లో అమరవీరులను స్మరించుకుంటు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో శోభాయాత్రలో నినాదాలు చేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలు ఆకటుకున్నాయి. కాగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో వేముల లక్ష్మీపతి - లక్ష్మీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, బీజేవైఎం, సీపీఐ, వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులతో పాటు వివిధ కుల, యువజన, విద్యార్థి సంఘాలు, అధికా రులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల మండలంలో...

కోరుట్లరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి, మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఎంపీపీ తుమ్మనపల్లి భారతీ, జడ్పీటీసీ సభ్యురాలు కొంతం రాజులతో పాటు తదితర ప్రాంతాల్లో పలువురు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులు శోభయాత్ర నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. గ్రామాల్లో సర్పంచ్‌లు పంచాయతీ ఆవరణల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

కథలాపూర్ మండలంలో....

కథలాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళశారం ఘనంగా జరిగాయి. మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అరిఫ్ అలీఖాన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తొట్ల నర్సు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధు, ట్రాన్స్‌కో, ఐకేపీ మండల వనరుల కేంద్రంలో, కొత్తగా ఏర్పాటు చేసిన ఏఈఓ కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ఉపాధ్యాయులు త్రివర్ణ పతాకం ఎగురవేశారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ అంజయ్య, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు భూమయ్య జెండావందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఎం నరహరి, ఏపీఓ రాజేందర్, సూపరిండెంట్ ప్రభు, ఆర్ఐ శ్యామ్, ఎఏఎస్ఐ జేపీ నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామైఖ్య సంఘాలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్‌లో జెండావిష్కరిస్తున్న ఎంపీపీ



కోరుట్ల పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శనలు



జెండావిష్కరిస్తున్న చైర్మన్ శీలం వేణుగోపాల్



కోరుట్లలో బీజేపీ కార్యాలయంలో....



కోరుట్లలో జెండావిష్కరిస్తున్న జువ్వాడి కృష్ణారావు

రెవెన్యూ వ్యవస్థ విచ్ఛిన్న చర్యలు విరమించుకోవాలి

జగిత్యాల టౌన్: రెవెన్యూ వ్యవస్థకు మూల స్తంభాలైన వీఆర్‌వో, వీఆర్‌ఏ వ్యవస్థను వ్యవసాయ శాఖలో విలీనం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విరమించుకోవాలని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల సంఘం జిల్లా శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం జిల్లా సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. సంఘం నాయకులు హరి అశోక్ కుమార్, ఎండీ వకీల్, సీహెచ్ కృష్ణ, తిరుమల్ రావు, షాదాబ్ హకీం, సబ్బ రమేష్, బోగ శశిధర్, రాజేందర్ రావు, రమణ రావు, ఖాదర్, సత్య నారాయణ, శ్రీనివాస్, హన్మంత రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లె తండాలో కబడ్డీ పోటీలు

జగిత్యాల టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లె గిరిజన సంఘం భవనంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలిచినవారికి సర్పంచ్ కంచర్ల శ్యామలరాజన్న, ఎంపీటీసీ నల్ల సత్తవ్వరవి బహుమతులు ప్రదానం చేశారు. జీవన్ నాయక్, లావుడ్య ప్రవీణ్, రాజేష్ నాయక్, సంతోష్ నాయక్, సాగర్ నాయక్, రాజన్న నాయక్, గంగాధర్ నాయక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాయికల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా రవి

రాయికల్: రాయికల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎనుగంటి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండలక్లబ్ ఆవరణలో కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గుర్రాల వేణు, సంయుక్త కార్యదర్శిగా సింగిడి శంకర్, ఉపాధ్యక్షుడిగా మచ్చశేఖర్, కోశాధికారిగా ముజాఫర్, కార్యవర్గ సభ్యులుగా ఎనుగందుల చంద్రశేఖర్, నాగమల్ల శ్రీకర్, బొంగోని శ్రీనివాస్‌గౌడ్, బూస మధు, పటేల్ నరేంధర్‌రెడ్డి, సింగని శ్యాంసుందర్, దావన్‌పెల్లి సురేష్ ఎన్నికయ్యారు.

స్వాతంత్ర్య వేడుకల్లో వివాదం

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివాదం చోటు చేసుకోవడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న సందర్భంలో జైశ్రీరాం, జైశ్రీరాం కొందరు యువకులు నినాదాలు చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. అనంతరం ఇరువర్గాల యువకులు రాజీకి రావడంతో గొడవ సర్దుమనిగింది.

సినిమాగైడ్



జగిత్యాల

బాలాజీ - ఫిదా
దుర్గరాజ కళా మందిర్ - దండుపాళ్యం-2
నటరాజ్ - జన జానకి నాయక
శ్రీ శ్రీనివాస - లై
శ్రీరామ- నేనే రాజు..నేనే మంత్రి

రాయికల్

రాజశ్రీ - పటేల్ సర్..
మహేశ్వరి - శమంతకమణి

ఉత్తమ సేవలకు ప్రశంసలు



ప్రశంస పత్రం అందుకుంటున్న డీఆర్వో శ్యాంప్రకాశ్



రాజేందర్, వంశీ, నర్సయ్య, అమరేశ్వర్, రజిత, పుష్పలత, జమీర్, ఎక్సైజ్ ఎస్సై రూప, శ్రీనివాస్, అశోక్ కుమార్, రాములు, నాగరాజు



రవికుమార్, ఎంబీఐ కిషన్‌రావు, ఏఎంవీఐ అభిలాష్, షేక్ ఖాసీం సాబ్, గంగమ్మ, హరిత, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, కృష్ణమాచారి, గోపాల్, వివేకానంద, రమేష్, రాంచంద్రం, రాజశేఖర్, కల్పన, కిషన్ కుమార్, హన్మాండ్లు, వేణు, రాజేష్, రాజేశ్వర్, కేహెచ్‌పీ రావు, రాజయ్య, సుధాకర్‌రెడ్డి, గంగాధర్, నరేందర్, శృతిచరణ్, స్వర్ణలత, గంగారాం, వెల్లుల్ల మహిళా గ్రూప్

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న చీఫ్‌విప్, ఎమ్మెల్యే



స్టాళ్లను తిలకిస్తున్న ఛీప్‌విప్, ఎమ్మెల్యే, కలెక్టర్

జగిత్యాల టౌన్/ జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని చారిత్రత్మక ఖిల్లాలో మం గళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిం చిన చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ఎల్ఎం ట్రస్ట్ పేరుతో, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజ య్‌కుమార్, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసి ఉత్సాహపరిచారు. తెలంగాణ మైనార్టీ జగిత్యాల గురుకుల పాఠశాల, కేజీ ఆర్ పబ్లిక్ స్కూల్, శ్రీచైతన్య హైస్కూల్, సారంగాపూర్ కేజీవీబీ, ఐఐటీ చుక్కా రామ య్య, గౌతమ ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శిం చారు. కేజీఆర్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 235 మంది విద్యార్థులు మాతుజే సలామ్ పాటపై నృత్యం చేయగా ఖిలాలోని ప్రతీ ఒక్కరు ఎం తో ఆసక్తిగా తిలకించారు. జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య వీరపాడ్య కట్టబ్రహ్మన వేషధారణతో సందడి చేశారు. గడ్డం రమేష్ బృందం దేశభక్తి గీతాలు ఆలపించింది.

ఆకట్టుకున్న స్టాళ్లు

చారిత్రత్మక ఖిలాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో 16 స్టాళ్లను ఏర్పాటు చేశారు. చీఫ్‌విఫ్ కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, ఇంచార్జి జేసీ ముషారఫ్ అలీ స్టాళ్లను తిలకించారు. అలాగే వివిధ పథకాల కింద అర్హులైన పలువురు లబ్ధిదారులకు ఆస్తులను పంపిణీ చేశారు.

16వ వార్డులో హరితహారం

జగిత్యాల టౌన్: జగిత్యాల నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 16వ వార్డులో జగిత్యాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాచర్ల విజయ్, ఉపాధ్యక్షుడు పెండెం గంగారాం, కార్యదర్శి పెండెం గంగాధర్, సహాయ కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, కోశాధికారి రవీందర్, కొండూరి సతీష్, నారాయణ, అంజయ్య, గంగరాజం, మానాల కిషన్, రాజేశం, గంగాధర్, శ్రీనివాస్, నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాయికల్: మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని ఎంపీపీ పడాల పూర్ణిమ తిరుపతి అన్నారు. రాయికల్ రేంజ్ కార్యాయలంలో మంగళవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలని మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. రేంజర్ నరేంధర్‌రావు, ఎంపీడీవో శివాజీ, డిప్యూటీ రేంజర్ ఆనందం, ఈవోపిఆర్‌డీ శ్యాంసుందర్‌రావు, ఏపీవో కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని గీతా భవన్‌లో మంగళ వారం వీహెచ్‌పీ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను వీహెచ్‌పీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు వెంకటరాజిరెడ్డి, రాజమల్లయ్య, పద్మాకర్, వేముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సురభి గోశాలలో పూజలు

జగిత్యాల అగ్రికల్చర్: జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపెల్లి గ్రామ శివారులో గల సురభి గోశాలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆదేశాల మేరకు మంగళవారం గోమాత పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణాష్ఠమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టె కార్యక్రమంను నిర్వహించారు. ఈ వేడుకల్లో తాటిపెల్లి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ రాజిరెడ్డి, కార్యదర్శి కమలాకర్‌రావు, తాటిపెల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల మండల అధ్యక్షుడిగా షకీల్

రాయికల్: రాయికల్ మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా షకీల్ (గయాసుద్దీన్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, కోశాధికారిగా లక్ష్మీప్రసన్న, కార్యవర్గ సభ్యులుగా వేణుగోపాలస్వామి, రాణి, శాంతయ్య, సుజాత, నర్సయ్య, రాజయ్యను ఎన్నుకున్నారు. షకీల్‌ను తహసీల్దార్ చంద్రప్రకాశ్ తదితరులు అభినందించారు.

బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

గంగాధర: గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని 40 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మరణించాడని ఎస్సై స్వరూప్ రాజ్ చెప్పారు. ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి నడిచి వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడని ఎస్సై తెలిపారు. మరణించిన వ్యక్తి గడ్డం పెంచుకుని బక్కగా ఉన్నట్లు ఎస్సై వివరించారు. కేసు నమోదు చేసుకుని శవాన్ని జగిత్యాల మార్చురీలో భద్రపరిచినట్లు, మృతదేహాన్ని గుర్తించిన వ్యక్తులు గంగాధర ఠాణాలో సంప్రదించాలని ఆయన సూచించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లిటౌన్: మంథని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం తెల్లవారుజామున రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని బంధంపల్లికి చెందిన చొప్పరి రమేష్ (30) కుటుంబకలహాలతో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే జీఆర్పీ దివాకర్‌రావు తెలిపారు. భార్య రజిత ఉపాధిహామి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తుంది. రమేష్ కొంత కాలం కూలి నాలి పని చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనున్నట్లు దివాకర్‌రావు తెలిపారు.

వెలిచాల వద్ద రోడ్డు ప్రమాదం

● ఒకరి మృతి ● మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

రామడుగు: రామడుగు మండలం వెలిచాల శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మొదుంపల్లి చంద్రయ్య దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ నరేష్‌రెడ్డి కథనం ప్రకారం రామడుగు వెలిచాల గ్రామానికి చెందిన మొదుంపల్లి చంద్రయ్య (52), మోదంపల్లి శంకర్ (35) కరీంనగర్‌లో కూలీ పనులు ముగించుకొని రాత్రి ఇంటికి బైక్ (కొత్తబండి)పై వస్తున్నారు. కరీంనగర్‌కు చెందిన కోల మహేష్ (30) కారు (నెం ఏపీ 36 డీవీ, 0912)తో వెలిచాలనుంచి కరీంనగర్ వెళ్తూ గ్రామ శివారులో బైక్‌ను, రోడ్డుపై నడుచుకుంటు వెళుతున్న వెలిచాలకు చెందిన ఉప్పు సుధాకర్ (35)ను ఢీ కొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న శంకర్, చంద్రయ్యతోపాటు ఉప్పు సుధాకర్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చంద్రయ్య మృతి చెందాడు. మృతుడి భార్య భూదమ్మ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకల్లో అపశ్రుతి

● విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు

జగిత్యాల టౌన్: జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. మంగళవారం పట్టణంలోని నటరాజ్ థియేటర్ ఎదుట శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. వేడుకల్లో కామెంటర్‌గా వ్యవహరిస్తున్న పట్టణానికి చెందిన ఆరుముళ్ల శ్రీనివాస్ (35)కు ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.

దాబా, బెల్టుషాపులపై పోలీసుల దాడులు

సుల్తానాబాద్: మండలంలోని కాట్నపల్లిలో రాజీవ్‌రహదారి పక్కనే వున్న దాబాలో అక్రమంగా మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తుండటంతో మంగళవారం పోలీసులు దాడులు చేశారు. దాబాలో మద్యం నిల్వలు దొరికాయి. మద్యం తాగుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాట్నపల్లి గ్రామంలో ఒక బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇంటిలో కూడా పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ముత్తారం సర్పంచ్‌పై ఎలుగుబంట్ల దాడి

శంకరపట్నం: మండలంలోని ముత్తారం గ్రామ సర్పంచ్ వంజాల రాజయ్యగౌడ్‌పై మంగళవారం రాత్రి ఏడు గంటలకు రెండు ఎలుగుబంట్లు దాడికి యత్నించాయి. రాజయ్యగౌడ్ ముత్తారం గ్రామం నుంచి కేశవపట్నంకు ద్విచక్రవాహనంపై వస్తుండగా మక్తా గ్రామ సమీపంలోని రెండు గుట్టల మధ్యలో ఈ ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. ఈ క్రమంలోనే రాజయ్య ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆకస్మాతుగా ఎలుగుబంట్లు తారసపడి దాడికి యత్నించాయి. దీంతో సర్పంచ్ కంగుతిని ద్విచక్రవాహనాన్ని నెమ్మది చేస్తూ కేకలు వేశాడు. దీంతో ఎలుగుబంట్లు సమీపంలోని గుట్టలోకి పారిపోయాయి. సర్పంచ్ రాజయ్య ఎలుగుబంట్ల ప్రమాదం నుంచి తప్పించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు రైతుల మృతి

జగిత్యాల జిల్లాలో మంగళవారం విద్యుదాఘాతంతో ఇద్దరు రైతులు మృతి చెందారు.. పొలానికి కరెంటు పెట్టడానికి వెళ్లి ఒకరు మృతి చెందగా, పొలం దున్నుతుండగా వైరు పడి మరొకరు బలయ్యారు..



విద్యుదాఘాతంతో మృతిచెందిన గంగమల్లయ్య, దేవయ్య

కోరుట్లరూరల్: జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన గనవేని గంగమల్లయ్య (60) అనే రైతు మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గంగమల్లయ్య తనకున్న రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో పంటలు వేశాడు. మంగళవారం ఉదయం పంటకు నీరు పెట్టి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. విద్యుత్ మోటర్ వద్ద మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతిచెందాడు. మధ్యాహ్నం అవుతున్నా గంగమల్లయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లిచూసేసరికి మృతి చెంది ఉన్నాడు. భార్య భూమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ కృష్ణకుమార్ తెలిపారు.

● శనివారంపేటలో...

కొడిమ్యాల: కొడిమ్యాల మండలం రాంసాగర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన శనివారంపేటకు చెందిన గాజుల దేవయ్య (58) అనే రైతు మంగళవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య కథనం మేరకు దేవయ్య పొలంలో ట్రాక్టర్‌తో దున్నిస్తుండగా కరెంట్ స్తంభం నుంచి మోటార్ వరకు అమర్చి ఉన్న సర్వీస్ వైర్ తెగిపోయి పొలంలో పడిపోయింది. ఆ వైరును దేవయ్య కర్రతో తీస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

తమ్ముడిని హత్య చేసిన యువకుడి అరెస్టు



సంజీవ్ అరెస్ట్ చూపుతున్న పోలీసులు

జమ్మికుంట: సొంత తమ్ముడిని గొడ్డలితో నరికి చంపిన అన్నను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. జమ్మికుంట పరిధిలోని హనుమండ్లపల్లికి చెందిన మాడిశెట్టి భిక్షపతి-భాగ్య దంపతులకు ఇద్దరు కుమారులు సంజీవ్, మధు ఉన్నారు. తల్లి ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. తండ్రి భిక్షపతి ఎఫ్‌సీఐలో హమాలీగా పని చేస్తుంటాడు. పెద్ద కొడుకు సంజీవ్ తండ్రి చేసే పనిలో ఆసరాగా నిలుస్తాడు. చిన్న కొడుకు మధు జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. నిత్యం డబ్బుల కోసం తండ్రి, అన్నను వేధింపులకు గురి చేసేవాడు. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి తమ్ముడు మధు డబ్బులు కావాలంటూ అన్న సంజీవ్‌పై చేయి చేసుకున్నాడు. బయటికి వెళ్లిన సంజీవ్ తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్నాడు. మధుపై గొడ్డలితో దాడి చేసేందుకు యత్నించగా, సంజీవ్ అతన్ని తోసేసి అదే గొడ్డలితో దాడి చేశాడు. దీంతో తీవ్ర రక్తస్రావం అయి మధు అక్కడికక్కడే మృతి చెందాడు. సంజీవ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన యువకుడు, కరీంనగర్ సమీపంలోని ఒక గ్రామానికి చెందిన యువతి కరీంనగర్‌లో డిగ్రీ చదువుతున్నారు. ఇద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు కలిసి రెండు రోజుల క్రితం తమతమ ఇళ్లనుంచి వెళ్లిపోయారు. పెద్దలు ఏమైనా చేస్తారనే భయంతో ఈ ప్రేమజంట మంగళవారం రాత్రి సుల్తానాబాద్ పోలీసులను ఆశ్రయించింది. విషయం తెలుసుకున్న యువతీ, యువకుల బంధువులు, కుటుంబసభ్యులు, గ్రామస్తులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఇరువర్గాలకు చెందిన పెద్దమనుషులు పోలీసులు ప్రేమజంటతో సంప్రదింపులు జరుపుతున్నారు. పోలీసులు ఆ జంటకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

ద్విచక్ర వాహనం దహనం

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి గ్రామానికి చెందిన గోపాల్‌రావుకు చెందిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. తన ఇంటి ముందు నిలిపిన వాహనాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దహనం అయ్యిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తంగళ్లపల్లి ఎస్‌ఐని మందలించిన మంత్రి కేటీఆర్

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి ఎస్‌ఐ వెంకటకృష్ణని మంత్రి కేటీఆర్ మందలించారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు మంగళవారం మంత్రి కేటీఆర్ రాగా స్థానిక యువకులు ఎస్‌ఐ దురుసు ప్రవర్తన గురించి ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి అక్కడే ఉన్న ఎస్‌ఐని పద్ధతి మార్చుకోవాలని మందలించారు. కష్టం చేసుకునే పేదవారిపై జరిమానాలు విధించేటప్పుడు స్థితి గతులను చూడాలని సూచించారు. నియోజక వర్గ ప్రజలు ఏళ్లుగా కష్టాలను ఎదుర్కొని ఇప్పుడిప్పుడే వెలుగులు నింపుకుంటున్న క్రమంలో పోలీస్ చర్యలతో విఘాతం తలెత్తే అవకాశం ఉంది అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.

ఇండియన్ పోలీస్ మెడల్స్ అందుకున్న పోలీసు అధికారులు



ముఖ్యమంత్రి నుంచి పతకాలు అందుకుంటున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి, ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌గౌడ్, ఫైర్ ఆఫీసర్ మల్లయ్య

కరీంనగర్ క్రైం: కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉప్పు తిరుపతి, ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్‌గౌడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్స్‌ను అందుకున్నారు. సమర్థవంతమైన సేవలందించినందుకు గాను రూరల్ ఏసీపీ తిరుపతి, ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్ గౌడ్ ఈ మెడల్స్‌కు ఎంపికయ్యారు. 2009లో డీఎస్పీగా పదోన్నతి పొందిన తిరుపతి పోలీసు శాఖకు అందించిన సమర్థవంతమైనసేవలకుగాను ఇప్పటి వరకు 25 ప్రశంసా పత్రాలు, 140 జీవసీలు, నగదు రివార్డులు 80, మూడు కమెండేషన్స్, 1998లో సేవా పతకం, 2001లో ముఖ్యమంత్రి శౌర్య పతకం, 2004లో గ్యాలంటరీ అవార్డు, 2013లో ఉత్తమ సేవా పతకం, 2015లో యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను అందుకున్నారు. 2012 నుంచి ఏసీబీ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న టి సుదర్శన్‌గౌడ్ విధినిర్వహణలో సమర్థవంతమైన సేవలకుగాను 1997లో సేవా పథకం, 2009లో ఉత్తమ సేవా పతకం, 2016లో ఇండియన్ పోలీస్ మెడల్, 2016లో ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకం, ఐదు లక్షల నగదు రివార్డు, 25 కమెండేషన్లు, 60 నగదు రివార్డులు, 50 జీవసీలు, 10 ప్రశంసా పత్రాలను అందుకున్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పోలీసు మెడల్స్‌ను అందుకున్న ఈ ఇద్దరి అధికారులను పలువురు అభినందించారు.

● ఫైర్ ఆఫీసర్‌కు ఫైర్ సర్వీస్ మెడల్

కరీంనగర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బి మల్లయ్య మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్‌ను అందుకున్నారు. ఫైర్ ఆఫీసర్ మల్లయ్య 1987లో అగ్నిమాపక శాఖలో ఉద్యోగిగా చేరారు. అనంతరం 1990లో పదోన్నతి పొందారు. ఆయన 2012 నుంచి కరీంనగర్ ఫైర్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. అగ్ని ప్రమాదాల నియంత్రణ, ఆస్తులు, ప్రాణాల పరిరక్షణకు పాటు పడినందుకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్‌ను 2015లో ప్రకటించారు. ఈ మెడల్‌ను మంగళవారం సీఎం కేసీఆర్ ఫైర్ ఆఫీసర్ మల్లయ్యకు అందజేశారు. ఫైర్ ఆఫీసర్ మల్లయ్య ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్ పొందడంపై అగ్నిమాపక అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం



బోనాలతో విన్యాసం చేస్తున్న భక్తులు



కోడెమొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

వేములవాడ : దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం మంగళవారం భక్తజన సంద్రంగా మారింది. శ్రావణమాసం సందర్భంగా నాలుగు రోజులుగా వరుస సెలవులు కలిసిరావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వేములవాడకు తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు కోడెమొక్కులు, కుంకుమ పూజ, శ్రీస్వామివారి కల్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. రద్దీ అధికంగా ఉండడంతో లఘు దర్శనం అమలు చేశారు. ఫలితంగా అభిషేకం, అన్నపూజలను సోమేశ్వరాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఆలయ ఈవో దూస రాజేశ్వర్ నేతృత్వంలో ఏఈవోలు ఉమారాణి, దేవేందర్, హరికిషన్, సూపరింటెండెంట్లు నటరాజ్, వరి నర్సయ్య, హరిహరనాథ్, పరిశీలకులు నర్సింహమూర్తి, రామయ్య శర్మ, విద్యాసాగర్, పీఆర్‌వో చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా మంగళవారం బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించే భక్తులతో క్రిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బారులు తీరారు.

'నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను సీజ్ చేయాలి'

కలెక్టరేట్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను ఆర్‌టీఓ అధికారులు సీజ్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆర్‌టీఓ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని లెనిన్, సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో సోమవారం ప్రైవేటు స్కూల్‌లో చదువకుంటున్న విద్యాహసిని అదే పాఠశాల బస్సు కింద పడి మృతిచెందిందని, పాఠశాల యాజమాన్యం, డ్రైవర్, ఆర్‌టీఓ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఆర్‌టీఓ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు నడుస్తున్నా పట్టించుకోకుండా ఉండటం ద్వారానే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఆర్‌టీఏ అధికారులు చూసి చూడనట్లు పోవడం ద్వారా ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. వెంటనే ఆర్‌టీఏ అధికారులు ఫిట్‌నెస్‌లేని, క్లీనర్‌లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి 10 లక్షలు పాఠశాల యాజ మాన్యం చెల్లించాలని డ్రైవర్‌పై క్రిమినల్ కేసు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపెల్లి దిలీప్, కల్వల శ్రీనివాస్, బుద్ధిమాని రాజశేఖర్, రమేష్, రాకేష్, పల్లె శ్యాం, శ్రీకాంత్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లల జననం

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మహిళ ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మనిచ్చిన అరుదైన సంఘటన మంగళవారం మెట్‌పల్లిలో జరిగింది. మెదక్ జిల్లా మాసంపల్లి గ్రామానికి చెందిన సిల్వెరి శోభ - సాయిలు కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నివాసముంటోంది. గర్భిణి అయిన సిల్వెరి శోభకు ఉదయం వేళలో పురిటి నొప్పులు రావడంతో ప్రసవం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవచ్చారు. ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ అమరేశ్వర్ నేతృత్వంలో వైద్యులు పెంచలయ్య, మాధవి, సునీతలు వైద్యం అందించారు.



ఒకే ప్రసవంలో జన్మినించిన శిశువులు

శోభ ఒకే ప్రసవంలో ముగ్గురు పండంటి ఆడపిల్లలకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారు. పుట్టిన ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు కిలోన్నర బరువు ఉండి ఆరోగ్యకరంగా ఉన్నారని వైద్యులు అంటున్నారు. కాగా శోభకు ఇది రెండో కాన్పు. గత కాన్పులో ఓ మగ శిశువు జన్మించాడు. ప్రస్తుతం రెండో కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ముగ్గురు ఆడపిల్లలకు జన్మనివ్వడం సంతోషకరంగా ఉందని సిల్వెరి శోభ - సాయిలు దంపతులు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రిలో గడిచిన పక్షం రోజుల్లో 70 కాన్పులు అయ్యాయని, స్వాతంత్ర్య దినోత్సవం రోజున తొమ్మిది కాన్పులు జరిపామని ఆసుపత్రి సూపరిండెంట్ అమరేశ్వర్, వైద్యులు పెంచలయ్య, మాధవి, సునితలు తెలిపారు.

కాంగ్రెస్ సామూహిక నిరసన దీక్ష వాయిదా

కరీంనగర్ టౌన్: జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్లలో చేపట్టనున్న సామూహిక నిరసన దీక్షను వాయిదా వేసినట్లు డీసీసీ అధ్యక్షులు కటకం మృత్యుంజయం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న మెగా టెక్స్‌టైల్ పార్క్ కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసినందున తిరిగి సిరిసిల్లలో యధావిధిగా ప్రభుత్వం మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తుందని ఆశిస్తూ ఈ దీక్షా కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పార్టీశ్రేణులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

కొండగట్టులో పోటెత్తిన భక్తజనం

మల్యాల : కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిదానం మంగళవారం వేలాది భక్తజనంతో కిక్కిరిసింది. శ్రావణమాసం చివరి మంగళవారం, వరుస సెలవుల నేపథ్యంలో అంజన్న క్షేత్రం రద్దీగా మారింది. సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న భక్తులు వేకువజాము నుంచే శ్రీస్వామివారి దర్శనానికి బారులు తీరారు. శ్రీస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోగా, మంగళవారం సుమారు 30వేల వరకు భక్తులు అంజన్నను దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. వందలాది వాహనాలతో కొండపైన గల వై జంక్షన్ వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఉదయం 9గంటలకు ప్రారంభించాల్సిన వాహన పూజలు 10:30 వరకు ప్రారంభించకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు లడ్డూల కౌంటర్ ఏర్పాటు చేయకపోవడం, తాగునీరు లేక భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రముఖుల దర్శనాలను నియంత్రించారు. ఈవో అమరేందర్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సునీల్ పర్యవేక్షించారు.



ఆలయం ఎదుట ఉన్న భక్తులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం

● రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్
● జగిత్యాల ఖిల్లా కోట గోడపై జాతీయ జెండా ఆవిష్కరణ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఏ ఆశయం కోసం స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామో ఆ లక్ష్యం దిశగా అందరం కలిసి బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలు వేద్దామని ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో తొలి సారిగా జగిత్యాలలోని చారిత్రాత్మక ఖిల్లాలో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ కోటగోడపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న చీఫ్ విప్


హాజరైన ప్రముఖులు

పునరుజ్జీవంతో జగిత్యాల సస్యశ్యామలం

జగిత్యాల జిల్లా వ్యవసాయక ప్రాంతమని, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ద్వారా లక్షా 71 వేల ఎకరాల సాగునీరు అందుతున్నారు. ప్రాజెక్ట్‌లో నీరు సమృద్ధిగా ఉండటానికి పునరుజ్జీవం కార్యక్రమానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని అన్నారు. దీనివల్ల జిల్లా సస్యశ్యామలం కాబోతుందని, వరద కాలువ జీవనదిగా మారి ఆయకట్టేతర ప్రాంతంలో కూడా భూగర్భ జలాలు పెంపొందుతాయన్నారు. ప్యాకేజీ-1, ప్యాకేజీ-2, 3 ద్వారా వచ్చే రెండేళ్లలో జిల్లాలో అదనంగా 69,035 ఎకరాలకు సాగునీరు అందబోతుందన్నారు. రూ.60 కోట్లతో చేపడుతున్న రోళ్లవాగు ఆధునీకరణ వల్ల ఇప్పుడు ఉన్న 10 వేల ఎకరాల ఆయకట్టుతో పాటు మరో 5 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. మిషన్ కాకతీయ కింద మూడు దశల్లో 577 చెరువుల పునరుద్ధరణకు రూ.173 కోట్ల నిధులు మంజూరయ్యాయని, దీనివల్ల 85,032 ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటిని నల్లాల ద్వారా అందించే పథకం సాగుతుందని, రూ.224 కోట్లతో పథకం పనులు సాగుతున్నాయని, డిసెంబర్ నెలాఖరుకల్లా గోదావరి జలాలను నల్లాల ద్వారా ఇంటింటికీ అందిస్తామన్నారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లిలో కూడా టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

సంక్షేమ పథకాల్లో మన జిల్లా స్ఫూర్తిదాయకం..

జగిత్యాల జిల్లా సంక్షేమ పథకాల్లో ముందుండటమే కాకుండా రాష్ట్రానికే స్ఫూర్తిదాయకంగా నిలువడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ నేలను పచ్చదనంతో నింపాలనే ఆశయంతో చేపట్టిన తెలంగాణకు హరితహారంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని అన్నారు. గత ఏడాది 109 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ ఏడాది 132 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే 70 లక్షల మొక్కలు నాటామన్నారు. జిల్లాలో 1669 హరిత దళాలు ఏర్పాటు చేసి, 37,366 మంది ముందుకు వచ్చి మొక్కల సంరక్షణ బాధ్యతలు తీసుకున్నందుకు అభినందిస్తున్నామన్నారు. హరితహారంలో జిల్లాకు ఒక రాష్ట్ర స్థాయి, ఏడు హరిత మిత్ర అవార్డులు రావడం గర్వంగా ఉందన్నారు. సాదా బైనామాల్లో 67 వేల దరఖాస్తులు రాగా, 50 వేల దరఖాస్తులు సానుకూలంగా పరిష్కరించి జగిత్యాల జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. జమీన్‌బందీలో 19,004 దరఖాస్తులు కాగా, పారదర్శకంగా వాటికి పరిష్కారం చూపామన్నారు. రబీలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, 5 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయిందని, జిల్లావ్యాప్తంగా 313 కొనుగోలు కేంద్రాల ద్వారా 30 రోజుల్లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మన జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా యంత్రాంగం చొరవతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు కూడా ప్రకటించడం గొప్ప విషయమన్నారు. 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 97.35 శాతం ఫలితాలు సాధించి నూతన జిల్లా అయిన జగిత్యాల రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపిన కలెక్టర్, అధ్యాపక బృందానికి, అధికారులకు అభినందనలు తెలిపారు. ఇదే ఒరవడిని ఈ సంవత్సరం కూడా కొనసాగించాలని అన్నారు. 103 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. అందరికీ విద్యను అందించాలనే లక్ష్యంతో కేజీ టు పీజీలో భాగంగా బీసీలకు మూడు, మైనార్టీలకు ఐదు, ఎస్సీలకు నాలుగు గురుకుల పాఠశాలలు, ఒక డిగ్రీ మహిళా గురుకుల కళాశాల జగిత్యాలకు వచ్చాయన్నారు.

అభివృద్ధిలో జిల్లా ముందడుగు

వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూనే పరిశ్రమలను నెలకొల్పడం జరుగుతుందని ఈశ్వర్ పేర్కొన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా వ్యవసాయ రుణ ప్రణాళికను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఖరీఫ్‌లో రూ.788 కోట్ల పంట రుణాలు అందించడం లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే రూ.248 కోట్లు రైతులకు అందించడం జరిగిందన్నారు. నాలుగు విడతల్లో 99,828 రైతులకు రూ.389.21 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రైతు సమగ్ర సర్వే చేపట్టడంతో పాటు 50 శాతం సబ్సిడీపై 147 మందికి రూ.6 కోట్ల 12 లక్షల విలువ చేసే సబ్సిడీ ట్రాక్టర్లను అందించామన్నారు. రానున్న రోజుల్లో రెండు పంటలకు ఎకరానికి రూ.8 వేల చొప్పున రైతులకు ఎరువుల కోసం డబ్బులు అందించబోతున్నామన్నారు. రైతులను సంఘటితపరిచి వారి ప్రయోజనాలను కాపాడేందుకు రైతు సంఘాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 2016-17 సంవత్సరంలో రూ.10.92 కోట్ల వ్యయంతో 845 హెక్టార్లలో డ్రిప్ పరికరాలను అమర్చడం జరిగిందని, 2017-18 సంవత్సరానికి రూ.42.33 కోట్లతో వ్యయంతో 4,883 హెక్టార్లలో డ్రిప్, స్ప్రింక్లర్లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. 350 ఎకరాల్లో ఈత వనాల్లో డ్రిప్ పరికరాల ఏర్పాటుకు రూ.80 లక్షల మంజూరు జరిగిందన్నారు. కేసీఆర్ కిట్ పథకం ఎంతో మంది పేదలకు దోహదపడుతుందని, ఒకప్పుడు 30 శాతం మాత్రమే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరుగగా, ఇప్పుడు 60 నుంచి 70 శాతం మేరకు ప్రసవాలు పెరిగాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద రూ.53.04 కోట్లతో అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ, స్వశక్తి సంఘాల భవనాలు, గోడౌన్‌లు, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, రూ.17.895 కోట్ల నాబార్డు నిధులతో వంతెన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. 250కి పైగా జనాభా ఉన్న బీటీ లేని తండాలకు రూ.3.39 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2,06,157 మందికి వివిధ రకాల పింఛన్లు అందిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ ద్వారా నిరంతరయంగా 24 గంటల పాటు విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. 1,17,074 వ్యవసాయ కనెక్షన్‌లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.485 కోట్లతో 101 పరిశ్రమల స్థాపనకు దరఖాస్తులు రాగా, 61 పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుమతులు ఇవ్వగా, 872 మంది ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. జిల్లాకు 5400 డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు కాగా, టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. జగిత్యాల పట్టణానికి 4 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు కావడం సంతోషదాయకమన్నారు. భూమి లేని దళిత వ్యవసాయ కుటుంబాలకు ఇప్పటివరకు రూ.3 కోట్ల 88 లక్షల 62 వేలు ఖర్చు చేసి 77 ఎకరాల 28 గుంటలు కొనుగోలు చేసి 40 కుటుంబాలకు అందించామన్నారు. 548 ఎకరాల 2 గుంటల అసైన్డ్ భూమిని గుర్తించి 484 మందికి ఈ రోజు పట్టాలు అందజేశామన్నారు. 49 లక్షల చేప పిల్లలను 168 చెరువుల్లో వదలడం జరిగిందని, ఈ ఏడాది 92 లక్షల 6 వేల చేప పిల్లలు 100 శాతం రాయితీపై అందిస్తామన్నారు. నాయీబ్రాహ్మణులకు కూడా రూ.లక్ష అందించే పథకానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లాంటి సంక్షేమ పథకాలు ముందుకు వెళ్తున్నాయని పేర్కొన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు గొర్రెల అభివృద్ధి పథకం చేపట్టామన్నారు. ఇప్పటి వరకు 3,352 యూనిట్లు పంపిణీ జరిగిందన్నారు.

జిల్లా అన్ని రంగాల్లో ముందుకు

జగిత్యాల జిల్లా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ రాష్ట్రానికే స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలో శాంతి భద్రతలు ఎంతో మెరుగుపడ్డాయని, నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, పేకాట, గుడుంబా మహమ్మారులను దాదాపుగా తరిమికొట్టగలిగామని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ యంత్రాంగానికి అభినందనలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. షీ టీమ్‌ల ఏర్పాటుతో పోకిరీలు మహిళలను వేధించకుండా అదుపు చేయగలిగామన్నారు. చిన్న జిల్లాలు ఏర్పడితే ఏమి వస్తుందనే భావనలో ప్రజలు ఉండగా, జిల్లా ఏర్పడి ప్రజలకు సత్వర న్యాయం జరుగుతుందని, అవినీతి రహిత పాలన ఉంటుందని, జగిత్యాల జిల్లా నిరూపిస్తుందని అన్నారు. జెండావందన కార్యక్రమానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు ధన్యవాదాలు తెలిపిన ఆయన జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

● జగిత్యాల ఖిల్లా కోట గోడపై రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


కలెక్టరేట్‌లో జెండావిష్కరణ...


కోరుట్ల టీఆర్‌ఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల ఖిల్లాలో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జిల్లాలోని గ్రామగ్రామాన మువ్వన్నెల జెండాలు ఎగురవేయగా, జగిత్యాలలోని చారిత్రాత్మకమైన ఖిల్లా కోటగోడపై మువ్వన్నెల జెండా మురిసిపోయింది. తొలిసారిగా జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కలెక్టర్ శరత్, ఎస్పీ అనంతశర్మలు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ఖిల్లా కోట గోడపై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై చీఫ్ విప్ ఈశ్వర్, కలెక్టర్, ఎస్పీలు సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయభావం, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను కట్టిపడేశాయి. చిన్నారులు అబ్బురపరిచే ప్రదర్శనలు చేశారు. 237 మంది చిన్నారులు సారే జహాసే అచ్ఛా అంటూ చేసిన నృత్యం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. దీంతో స్పందించిన పలువురు చిన్నారులకు నగదు పురస్కారాలు అందజేశారు. అలాగే ఖిల్లా ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ను చూసేందుకు జనం బారులు తీరారు. అలాగే రైతులకు సబ్సిడీ ట్రాక్టర్లను అందజేయడంతో పాటు భూమి లేని 484 మందికి భూమి పట్టాలు అందజేశారు. జిల్లాలోని 158 మంది వివిధ శాఖల ఉద్యోగులకు చీఫ్ విప్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే స్వచ్ఛభారత్ మిషన్ కింద జాతీయ పురస్కారం, వరిధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్‌లెన్స్ అవార్డులకు జిల్లా కలెక్టర్ శరత్ ఎంపిక కాగా, చీఫ్ విప్ చేతులమీదుగా అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్‌కు చీఫ్ విప్ ప్రశంతా పత్రం అందజేశారు. అలాగే కోరుట్ల, మెట్‌పల్లిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. జగిత్యాల పట్టణంలోని పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా జాతీయ జెండా రెపరెపలాండింది.

హరిత మిత్ర అవార్డుల ప్రదానం



అవార్డు అందుకుంటున్న ఇన్‌చార్జి జేసీ

